**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**5వ సమావేశం**

**"పోలవరం ప్రాజెక్టు దశ – సాగునీటి ప్రాజెక్టులు – రివర్స్ టెండరింగ్" పై స్వల్ప వ్యవధి చర్చకు వివరణ**

మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉంది. ఈ రంగం ప్రత్యక్షంగా, పరోక్షంగా, 62 శాతం జనాభాకు ఉపాధి కల్పిస్తున్నది. రాష్ట్ర జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 34 శాతం సాగునీరు కల్పించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. తద్వారా, వ్యవసాయంపై ఆధారపడిన ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. కృష్ణా డెల్టా మరియు గోదావరి డెల్టా మున్నగు హామీ గల సాగునీటి సదుపాయం ఉన్న ప్రాంతాలు అభివృద్ధి చెంది సమృద్ధిని చూపాయి.

ఆంధ్రప్రదేశ్‌లో 40 పెద్ద, మధ్యతరహా, చిన్నతరహా నదులు ఉన్నాయి. వీటిలో గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి మరియు పెన్నా నదులు ముఖ్యమైనవి. రాష్ట్రంలో వర్షపాతం అనంతపురములో 496.6 మి.మీ. నుండి ఉత్తర కోస్తా జిల్లాలలో సుమారు 1217 మి.మీ వరకు ఉంది. సగటు వార్షిక వర్షపాతం 966 మి.మీ. వర్షపాతం అస్థిరంగా ఉంది. ఒకేవిధంగా పంపిణీ కాలేదు. రాష్ట్రంలో తరచుగా వాటిల్లే వరదలు, తుఫానులతోపాటు అనావృష్టి ఆవృత పరిమాణంగా ఉంది.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సాగునీటి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని కరవు పీడిత మరియు వెనుకబడిన ప్రాంతాలలో అనేక ప్రాజెక్టులను చేపడుతూ 2004-05 లో ప్రభుత్వం జల యజ్ఞాన్ని ప్రారంభించింది.

**ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి :**

| | | |
|---|---|---|
| మొత్తం భౌగోళిక ప్రాంతం | : | 402.70 లక్షల ఎకరాలు |
| మొత్తం సాగు ప్రాంతం | : | 199.04 లక్షల ఎకరాలు |
| కల్పించిన సాగునీటి సామర్థ్యం | : | 105.37 లక్షల ఎకరాలు |
| మిగిలిన సేద్యపు ప్రాంతం | : | 93.67 లక్షల ఎకరాలు |
| కొనసాగుతున్న ప్రాజెక్టులతో కల్పించాల్సిన నూతన ఆయకట్టు | : | 34.25 లక్షల ఎకరాలు |

**పోలవరం సాగునీటి ప్రాజెక్టు -**

పోలవరం సాగునీటి ప్రాజెక్టు రాష్ట్ర జీవనాధారమైనది. ఇది బహుళ ప్రయోజన ప్రాజెక్టును సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి 42 కి.మీ. ఎగువున గోదావరి నదిపై రామయ్యపేట గ్రామానికి సమీపంలో, పశ్చిమ గోదావరి జిల్లాలోని పోలవరం మండలంలో నిర్మించారు.

- రిజర్వాయర్ స్థూల సామర్థ్యం : 194.6 టిఎంసి
- ప్రాజెక్టు క్రింద నీటి వినియోగం : 322 టిఎంసి

**ప్రయోజనాలు :**

- సాగునీటి సంభావ్యత : కొత్త ఆయకట్టు 7.2 లక్షల ఎకరాలకు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. 23.5 లక్షల ఎకరాలు స్థిరీకరించడం.
- 960 ఎండబ్ల్యు హైడ్రో పవర్ (12x80 ఎండబ్ల్యు).
- నీటి మళ్లింపు : కృష్ణా నదికి 80 టిఎంసిల గోదావరి నీటిని మళ్ళించవలసి ఉంటుంది. కృష్ణా నదిలో నిల్వ చేసిన నీటిని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర మధ్య పంచుకోవడమవుతుంది. (45 టిఎంసి, 21 టిఎంసి, 14 టిఎంసి)
- గృహసంబంధ & పరిశ్రమలకు నీటి సరఫరా : వైజాగ్ స్టీల్ ప్లాంట్‌తో సహా విశాఖపట్నం నగరం చుట్టూ ఉన్న జనావాసాలు మరియు పరిశ్రమలకు 23.44 టిఎంసి నీటి సరఫరా.
- త్రాగునీటి సదుపాయం : మార్గమధ్యంలోని కాలువల ద్వారా 28.5 లక్షల జనాభా కోసం 540 గ్రామాలకు త్రాగునీటి సదుపాయం.

- ఇతర రాష్ట్రాల ద్వారా వినియోగం : రిజర్వాయరు నుండి ఒడిషా మరియు ఛత్తీస్‌గఢ్ 5 టిఎంసి మరియు 1.5 టిఎంసిల నీటిని వినియోగించుకోవచ్చు.

**'జాతీయ ప్రాజెక్టు' గా ప్రకటన :**

- భారత ప్రభుత్వం, ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. (ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం.90)
- కేంద్ర ప్రభుత్వ జల వనరుల మంత్రిత్వ శాఖ (ఎంఓడబ్ల్యుఆర్) ఎఫ్.నెం. 15/4/2014, తేదీః 28-05-2014 ద్వారా పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ) కి పాలక మండలి (జిబి) ని ఏర్పాటు చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసింది.

**10-02-2019 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 21 ద్వారా ప్రాజెక్టుకు సంబంధించి రూ.55,548.87 కోట్లకు సవరించిన పరిపాలక ఆమోదాన్ని ఇవ్వడమయింది.**

అంశం వారీ వివరాలను దిగువ పేర్కొనడమయింది :

**ఎ) పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రధాన పనులు**

సవరించిన పరిపాలక ఆమోదంలో స్పిల్ వే నిర్వహణ రేడియల్ గేట్లు, డయాఫ్రం వాల్, యు/ఎస్ & డి/ఎస్ కాఫర్ డ్యాంలు ఇసిఆర్ఎఫ్ డ్యాం, పవర్ హౌస్, కుడి, ఎడమ అనుసంధానాలు మున్నగువాటికి సంబంధించి రూ.9,734.34 కోట్లకు మంజూరును ఇవ్వడమయింది. అన్ని పనులు ప్రారంభమయి అవి పురోగతిలో ఉన్నాయి. 66.8 శాతం పనులు పూర్తయినాయి.

**బి) పోలవరం సాగునీటి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ**

సవరించిన పరిపాలక ఆమోదంలో కుడి ప్రధాన నిర్వహణ కోసం 10-02-2019 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 21 ద్వారా రూ. 4,318.96 కోట్లకు పరిపాలక మంజూరు నివ్వడమయింది. ఈ కాలువ పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో 174 కి.మీ. పొడవున ప్రవహిస్తున్నది. నిర్వహణ కోసం ఈ కాలువను. 7 ప్యాకేజీలుగా విభజించడమయింది. అన్ని పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయి. 91.69 శాతం పనిని చేయడమయింది.

పశ్చిమ గోదావరి మరియు కృష్ణా జిల్లాలలో 3,20,000 ఎకరాల సాగునీటికి మరియు కృష్ణా నదికి 80 టిఎంసిల గోదావరి నది నీటిని మళ్ళించడానికి ఈ కాలువను ప్రతిపాదించడమయింది.

సి) **పోలవరం సాగునీటి ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ**

సవరించిన పరిపాలక ఆమోదంలో ఎడమ ప్రధాన కాలువ పనుల నిర్వహణ కోసం 10.02-2019 తేదీగల జి.ఓ.ఎంఎస్.నెం. 21 ద్వారా రూ.4,202.69 కోట్లను పరిపాలక మంజూరునివ్వడమయింది. ఈ కాలువ తూర్పుగోదావరి మరియు విశాఖపట్నం జిల్లాలలో 213.49 కి.మీ. పొడవున ప్రవహిస్తున్నది. ప్రయోజన నిర్వహణ కోసం ఈ కాలువను 8 ప్యాకేజీలుగా విభజించడమయింది. అన్ని పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయి. 68.34 శాతం పనిని పూర్తి చేయడమయింది.

తూర్పు గోదావరి మరియు విశాఖపట్నం జిల్లాలలో 4,00,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడానికి పరిశ్రమలు మరియు గృహ అవసరాల కోసం విశాఖపట్నం నగరానికి 23.44 టిఎంసి నీటిని సరఫరా చేయడానికి ఈ కాలువను ప్రతిపాదించడమయింది.

**పనుల స్థితి :**

| **వివరణ** | **పూర్తయింది.** |
|---|---|
| ప్రధాన పనులు | 66.86 శాతం |
| కుడి ప్రధాన కాలువ | 91.69 శాతం |
| ఎడమ ప్రధాన కాలువ | 68.34 శాతం |
| **మొత్తం పనుల అంశం** | **71.83 శాతం** |
| ఎల్ఏ మరియు ఆర్&ఆర్ | 19.85 శాతం |
| **ఎల్ఏ మరియు ఆర్&ఆర్ తో సహా మొత్తం ప్రాజెక్టు** | **41.10 శాతం** |

- పోలవరం ప్రధాన పనుల క్రింద మిగతా పనులు, ప్యాకేజీ 65 క్రింద విద్యుత్తు ప్లాంటు, సొరంగం పనిని రద్దు చేయడమయింది. రివర్స్ టెండరు ప్రక్రియ క్రింద తాజా టెండర్లను స్వీకరించడమయింది. దీనివల్ల ప్రభుత్వానికి రూ.838.51 కోట్లు మిగిలాయి.
  ఈ ప్రాజెక్టును డిసెంబరు, 2021 నాటికి పూర్తి చేయాలని ఉద్దేశించడమయింది.
- తగిన ప్రణాళికతో స్పిల్ వే, స్పిల్ కాలువ పనులు పూర్తయిన తరువాత కాఫర్ డ్యాంలను చేపట్టడం ద్వారా జూన్, 2020 నుండి గ్రావిటీ ద్వారా ఆయకట్టుకు నీటిని సరఫరా చేసి ఉండవచ్చును. జూన్ నాటికి పనులన్నింటినీ పూర్తి చేసి ఉండవచ్చును.

**ఖర్చుల రీయింబర్స్‌మెంట్ :**

- **2017-18 పిఎల్ ఈ ప్రాజెక్టు ఆర్‌సిఇ- II కోసం టిఎసి టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్‌లను రూ.55,548.47 కోట్లుకు ఇచ్చింది. 2017-18 ధర స్థాయిలో (పిపిఏ ఖర్చుతో సహా) సవరించిన సాగునీటి అంశం రూ.51.095.96 కోట్లుగా ఖరారు చేయబడింది.**

| | | |
|---|---|---|
| 31-10-2020 వరకు పోలవరం ప్రోజెక్టుపై ఖర్చు చేసిన మొత్తం వ్యయం | | రూ. 17,665.29 కోట్లు |
| జాతీయ ప్రాజెక్టుకు ముందు ప్రాజెక్టుపై ఖర్చు చేసిన వ్యయం | | రూ. 5,137.87 కోట్లు |
| 1-4-2014 నుండి 31-10-2020 వరకు జాతీయ ప్రాజెక్టు క్రింద పోలవరం ప్రోజెక్టు క్రింద పోలవరం ప్రాజెక్టుపై ఖర్చు చేసిన వ్యయం | | రూ. 12,529.42 కోట్లు |
| పోలవరం ప్రాజెక్టు అథారిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విడు దల చేసిన మొత్తం నిధులు | | రూ. 8,507.26 కోట్లు |
| జాతీయ ప్రాజెక్టుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ద్వారా ఇదివరకే చేసిన వ్యయానికి మిగిలిన రీయింబ ర్స్ మెంట్ క్రింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన మొత్తం | | రూ. 4,022.16 కోట్లు |

- **తదుపరి, సవరించిన వ్యయం కమిటీ 2017-18 పిఎల్ వద్ద ప్రాజెక్టు యొక్క సవరించిన వ్యయాన్ని రూ.47,725.74 కోట్లుగా సిఫారసు చేసింది. దీనికి సాగునీటి అంశం పనులు రూ.43,164.83 కోట్లు.**
- **13వ పిపిఎ సమావేశంలో సవరించిన వ్యయ కమిటీ సిఫారసు చేసినట్లుగా 2017-18 పిఎల్ వద్ద 47,725.74 కోట్లకు ప్రాజెక్టు యొక్క సవరించిన వ్యయం ప్రకారం ప్రాజెక్టు కోసం చేసిన ఖర్చును తిరిగి చెల్లించాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.**
- **గౌరవ ఆర్థిక మంత్రి అధికారులతో కలిసి భారత ఆర్థిక మంత్రిని మూడు సార్లు కలుసుకున్నారు. మరియు నీటి సరఫరా అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్న ప్రాజెక్టు మొత్తం ఖర్చును తిరిగి చెల్లించాలని కోరడమయింది.**

- గౌరవనీయ జల వనరుల శాఖ మంత్రి, భారత ప్రభుత్వానికి చెందిన జలశక్తి మంత్రిని కలుసుకున్నారు. మరియు ప్రాజెక్టు యొక్క మొత్తం ఖర్చును తిరిగి చెల్లించడానికి పరిగణనలోకి తీసుకున్నారు.
- భారత ప్రభుత్వ గౌరవ మంత్రులు నుండి అభ్యర్ధనలపై అనుకూలమైన స్పందన ఉంది.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్ధన, 02-11-2020 తేదీన జరిగిన 13వ పిపిఎ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా, కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ "ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం 17-03-2020 తేదీనాటి తన నివేదికలో ఆర్‌సిసి సిఫారసు చేసినట్లుగా 2017-18 పిఎల్ వద్ద ప్రాజెక్టు వ్యయం పెరగడానికి నిధుల యంత్రాంగాన్ని ఖరారు చేయడం" అనే అంశంపై సిడబ్ల్యుసి తన సిఫారసులను సమర్పించాలని కోరింది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అవిశ్రాంత ప్రయత్నాల ఫలితం మరియు ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చును కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి సానుకూల పరిణామం ఇది.

**ఎల్‌ఏ మరియు ఆర్&ఆర్ :**

- ఈ ప్రాజెక్టును నిర్మించడం వల్ల మొత్తం 371 ఆవాసాలు (పశ్చిమ గోదావరి – 137 మరియు తూర్పు గోదావరి – 234) ప్రభావితమవుతున్నాయి. ప్రభావితమైన కుటుంబాల మొత్తం 1,05,601 (పశ్చిమ గోదావరి – 34,672 మరియు తూర్పుగోదావరి – 70,929) వీటిలో 3,922 కుటుంబాలకు పునరావాసం కల్పించడమయింది.
- 1,66,423.27 ఎకరాల మొత్తం భూమిని సేకరించాల్సి ఉంది. దీనిలో 1,12,337.95 ఎకరాలను ఇప్పటికే సేకరించడమయింది.
- ఎల్‌ఏ మరియు ఆర్&ఆర్ పై రూ.6583.28 కోట్లు ఖర్చు చేయడమయింది. ఎల్‌ఏ మరియు ఆర్&ఆర్ పూర్తి చేయడానికి మిగిలిన మొత్తం రూ.26,585.28 కోట్లు అవసరమవుతుంది.
- 2014 నుండి 2019 కాలంలో భూ సేకరణ మరియు పునరావాసం, పునఃపరిష్కారంలో కొద్దిపాటి పురోగతి ఉంది. మొత్తం 373 ఆవాసాలకు గాను 17 ఆవాసాలకు మాత్రమే పునరావాసం కల్పించడమయింది.
- ప్రస్తుతం పనులతోపాటుగా ఎల్‌ఏ మరియు ఆర్&ఆర్ కు సమాన ప్రాముఖ్యతను ప్రభుత్వం ఇస్తున్నది. డిసెంబరు, 2021 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

ఎస్.పి.విల ఏర్పాటు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికిగాను రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం 5 ఎస్.పి.విలను ఏర్పాటుచేయడానికి ప్రతిపాదించడం జరిగింది.

1) రాయలసీమ కరవు ఉపశమన ప్రాజెక్టుల కార్పొరేషన్ లిమిటెడ్

2) ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్

3) కృష్ణా, కొల్లేరు లవణీయ ఉపశమన ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్

4)పల్నాడు ప్రాంత కరవు ఉపశమన ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్

5) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి భద్రత అభివృద్ధి ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్

రాయలసీమ కరవు ఉపశమన ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్థిక సంస్థల నుండి రుణాన్ని పొందే ప్రక్రియ జరుగుతున్నది.

మరొక 3 ఎస్.పి.విలు అంటే, ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, కృష్ణా కొల్లేరు లవణీయత ఉపశమన ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ మరియు పల్నాడు ప్రాంత కరవు ఉపశమన ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదాన్నిచ్చింది.

5వ ఎస్.పి.వి అంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి భద్రత అభివృద్ధి ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటుకు చర్యను ప్రారంభించడం జరిగింది.

## సాగునీటి ప్రాజెక్టులలో రివర్స్ టెండరింగ్

రెగ్యులర్ టెండరింగ్ విధానంలో చాలా టెండర్లు అంచనా వ్యయం కంటే అధిక మొత్తంలో అందుతున్నాయి. బిడ్డర్ల మధ్య మరింత పోటీని ఆకర్షించడానికి మరియు ప్రభుత్వ ఖజానాకు పొదుపు చేయడానికి ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొని, 16-08-2019 తేదీగల జల వనరుల శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 67 ద్వారా రివర్స్ టెండరింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది.

కొత్త రివర్స్ టెండరింగ్ విధానంలో, నిరాశాజనకమైన పురోగతి కారణంగా ముగిసిన పనుల కోసం మరియు కొత్త పనుల కోసం టెండర్లను పిలవడమవుతుంది.

జల వనరుల శాఖలో, ఈ క్రింది పాత పనుల కోసం టెండర్లను పిలవడమయింది. నిరాశాజనకమైన పురోగతి కారణంగా వాటిని మూసివేయడమయింది. టెండరు కోసం ఉద్దేశించిన "ఇసివి" ఒప్పందపు రేట్ల వద్ద మిగిలిన పనికి సంబంధించి లెక్కించడమవుతుంది. పాత పనుల విషయంలో ఆదా అయిన మొత్తం రూ.1141.89 కోట్లు.

| రివర్స్ టెండరింగ్ కారణంగా పొదుపు (రూ.కోట్లలో) | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | ప్రాజెక్టు / పని పేరు | మునుపటి ఒప్పందపు మొత్తం | రివర్స్ టెండరింగ్ తరువాత మొత్తం | పొదుపు |
| 1 | పోలవరం ప్రాజెక్టు | | | |
| | ఎ) పోలవరం సాగునీటి ప్రాజెక్టులో నెం. 65వ ప్యాకేజీ | 290.01 | 231.47 | 58.54 |
| | బి) పోలవంర సాగునీటి ప్రాజెక్టు ప్రధాన డ్యామ్ ప్యాకేజీ | 4987.55 | 4359.11 | 628.44 |
| | సి) జల విద్యుత్ ప్రాజెక్టుపై అదనపు పొదుపు | | | 151.54 |
| | పోలవరం ప్రాజెక్టు మొత్తం | | | 838.52 |
| 2 | వెలిగొండ ప్రాజెక్టు – టన్నెల్ -2 | 553.13 | 491.37 | 61.76 |
| 3 | అల్లూరుపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం | 253.77 | 185.96 | 67.81 |
| 4 | సోమశిల ప్రాజెక్టు – కావలి కాలువ (బిపిఆర్ కాలువ) – ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలో చిన్నక్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తీరప్రాంతంలో 48.559 కి.మీ.ల నుండి 52.590 కి.మీ. వరకు మళ్ళింపు కాలువ నిర్మాణం | 29.76 | 22.75 | 7.01 |

| | | | | |
|---|---|---|---|---|
| 5 | ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలోని దగదర్తి మండలంలో డి.ఆర్. & డిఎం కాలువల ఆధునీకరణ | 24.02 | 23.01 | 1.01 |
| 6 | సోమశిల ప్రాజెక్టు – ఆనం సంజీవరెడ్డి ఉన్నత స్థాయి ఎత్తిపోతల కాలువ 2వ దశ | 527.53 | 459.63 | 67.90 |
| 7 | జిఎన్ఎస్ఎస్ 2వ దశ ప్యాకేజీ నెం.1 | 406.74 | 371.42 | 35.32 |
| 8 | జిఎన్ఎస్ఎస్ 2వ దశ ప్యాకేజీ నెం.2 | 351.61 | 326.77 | 24.84 |
| 9 | 0.000 కి.మీ. నుండి 47.000 కి.మీ. వరకు గుంటూరు కాలువ ఆధునీకరణ | 346.56 | 318.87 | 27.69 |
| 10 | కర్నూలు జిల్లాలోని తెలుగు గంగ ప్రాజెక్టు ప్రధాన కాలువ లైనింగ్ | 245.91 | 235.87 | 10.04 |
| | పాత పనులకు సంబంధించిన మొత్తం | | | 1141.89 |

రివర్స్ టెండరింగ్‌లో ఈ క్రింది కొత్త పనుల కోసం టెండర్లను పిలవడమయింది. కొత్త పనులలో మొత్తం పొదుపు రూ.201.94 కోట్లు.

| రివర్స్ టెండరింగ్ కారణంగా పొదుపు (రూ.కోట్లలో) | | | | |
|---|---|---|---|---|
| వరుస సంఖ్య | ప్రాజెక్టు / పని పేరు | మునుపటి ఒప్పందపు మొత్తం | రివర్స్ టెండరింగ్ తరువాత మొత్తం | పొదుపు |
| 1 | ఒంగోలు పట్టణంలోని పోతురాజు నాలాకు బాగుసేత పనులు | 78.14 | 62.52 | 15.62 |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | విజయవాడ నగరంలోని కనకదుర్గమ్మ వారధి నుండి కోటినగర్ వరకు కృష్ణా నది ఎడమ వైపు మార్జిన్ వెంబడి వరద రక్షణ గోడ నిర్మాణం | 110.44 | 104.92 | 5.52 |
| 3 | పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు నుండి 4 కి.మీ. వద్ద సంగమేశ్వరం నుండి "ఎస్ఆర్ఎంసి" వరకు రోజుకు 3 టిఎంసిల నీటిని తీసుకొని, వినియోగించుకొనేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకం | 3340.47 | 3307.07 | 33.40 |
| 4 | ఓక్ టన్నెల్ III తో కలుపుకొని గోరుకల్లు రిజర్వాయరు, ఓక్ రిజర్వాయర్ మధ్య 30,000 క్యూసెక్కుల నీటిని తీసుకోవడానికి బెర్మ్ లెవల్ వరకు ప్రస్తుతం ఉన్న ఎస్ఆర్‌బిసి / జిఎన్ఎస్ఎస్ కాలువ లైనింగ్ | 1331.06 | 1297.78 | 33.28 |
| 5 | (i) ఎస్కేప్ కాలువ, నిప్పులవాడ, గాలేరు నది మరియు 0.000 కి.మీ. నుండి 189.000 కి.మీ. వరకు కుందు నదికి బాగుసేత పనులు మరియు వాగు, వరద సంరక్షణ పనుల రీ-గ్రేడేషను మరియు 35,000 క్యూసెక్కులకు నీటి ప్రవాహ సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం మార్గ మధ్యంలోని గ్రామాలలో ఉన్నత స్థాయి వంతెనలను ఏర్పాటు చేయడం.<br>(ii) "కర్నూలు జిల్లా, కోయిలకుంట్ల మండలం, జలదరాశి గ్రామంలో కుందు నదిపై 0.8 టి.ఎంసి.ల సామర్థ్యంతో జలదరాశి రిజర్వాయరు" నిర్మాణం మరియు<br>(iii) "2.95 టిఎంసిల మొత్తం నీటి నిల్వ సామర్థ్యం కోసం ప్రస్తుతం ఉన్న రాజోలి ఆనకట్ట ఎగువ ప్రవాహం వైపు కుందు నదిపై రాజోలి రిజర్వాయరును ఏర్పాటు చేయడం". | 1841.70 | 1758.82 | 82.88 |
| 6 | పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరు నుండి మరియు శ్రీశైలం రిజర్వాయరు తీరప్రాంతం నుండి బిసిఆర్ కాంప్లెక్స్ వరకు కాలువ వ్యవస్థ అప్ గ్రేడేషను మరియు బనకచెర్ల కాంప్లెక్స్ నుండి గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు వరకు 0.000 కి.మీ. నుండి 56.775 కి.మీ. వరకు బెర్మ్ స్థాయి వరకు ప్రస్తుతం ఉన్న ఎస్ఆర్‌బిసి / జిఎన్ఎస్ఎస్ కాలువకు బాగుసేత పనులు | 1026.38 | 1000.72 | 25.66 |
| 7 | నెల్లూరు జిల్లాలోని 0.600 కి.మీ. నుండి 3.300 కి.మీ. వరకు సర్వేపల్లి కాలువకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం | 87.73 | 83.70 | 4.03 |

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 6వ నెంబరు ప్యాకేజీకి సంబంధించి పెన్నా డెల్టా బ్యాలెన్స్ వర్క్ ఆధునీకరణ | 93.92 | 92.37 | 1.55 |
| | కొత్త పనులకు సంబంధించిన మొత్తం | | | 201.94 |

పాత పనులు మరియు కొత్త పనులకు సంబంధించిన మొత్తం పొదుపు రూ.1343.83 కోట్లు.

డా. పి. అనిల్ కుమార్

జల వనరుల శాఖ మంత్రి.